## జూబ్లీహిల్స్‌లో అక్రమ నిర్మాణంపై జీహెచ్ఎంసీకి ఫిర్యాదు



ఫిల్మ్‌నగర్‌లో ఫిర్యాదు చేసిన నిర్మాణం ఇదే

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ డివిజన్ ఫిల్మ్‌నగర్ ప్రాంతంలో అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై జీహెచ్ఎంసీ అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఖైరతాబాద్ జోన్ సర్కిల్-18 పరిధిలోని ఫిల్మ్‌నగర్ రోడ్ నెం.3లో ఉన్న ప్లాట్ నెం. ఎ-13లో సెల్లార్, స్టిల్ట్‌తో పాటు నాలుగు అంతస్తులు, పెంట్‌హౌస్‌పై అంతస్తులతో కూడిన భవనం ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నిర్మాణం జీహెచ్ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా ఉండటంతో పాటు అవసరమైన సెట్‌బ్యాక్‌లు పాటించకుండా చేపట్టినట్లు పేర్కొన్నారు. దీంతో పరిసర ప్రాంత ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని, ముఖ్యంగా భవన నిర్మాణ సామాగ్రి రహదారిపై, నివాసి ఇళ్ల ప్రవేశ ద్వారాల ముందు పోయడం వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఫిర్యాదుదారు తెలిపారు. ఈ అక్రమ నిర్మాణంపై తక్షణమే చర్యలు తీసుకుని, డెమాలిషన్ స్క్వాడ్ ద్వారా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భాగాలను కూల్చివేయాలని జూబ్లీహిల్స్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ)కు వినతిపత్రం సమర్పించారు. అక్రమ నిర్మాణానికి సంబంధించిన ఫోటోలను తమ ఫిర్యాదు తోపాటు అందరికి జత చేశారు. కాగా అక్రమ నిర్మాణంపై దృష్టి పెడుతామని అధికారులు హామినిచ్చారు.

## పౌరాణిక నాటకాలు తెలుగు జాతి కళా సంపదలు



రంగస్థల నటీనటులు సురభి ప్రియాంకను, ఎం. అర్జున రావును, ఎస్.గురునాధా చారిని, గాయకుడు సుదర్శన్ ను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి డిసెంబర్ 24,ప్రభాతవార్త :** పౌరాణిక పద్య నాటకాలు తెలుగుజాతి కళాసంపదలని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆరాధన కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభ సౌజన్యంతో గానసభలోని గుండవరపు హనుమంతరావు కళా వేదికలో ఆరాధన సంస్థ 17వ పద్య నాటకోత్సవాలు నిర్వాహక సంస్థ అధినేత లోకం కృష్ణయ్య ఆధ్వర్యంలో బుధవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో సాహితీ వేత్తలు బైస దేవదాసు, పొత్తూరి సుబ్బారావు, పెద్దూరు వెంకటదాసు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, కళా రాధకులు నరేందర్ గౌడ్, ఎన్. రామారావు, గాయకుడు టీ.వీ.రావు వీరంతా తెలుగు పౌరాణిక పద్య నాటకాల విశిష్ట గురించి మాట్లాడారు. ఆరాధన సంస్థ వ్యవస్థాపకుడు లోకం కృష్ణ య్య సభలో నివేదిక చదివారు. జీవీఆర్. ఆరాధన ప్రధానకార్యదర్శి వి.వి.రాఘవరెడ్డి తదితరులు సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగస్థల నటీనటులు సురభి ప్రియాంకను, ఎం. అర్జున రావును, ఎస్.గురునాధా చారిని, గాయకుడు సుదర్శన్ ను సభలో పాల్గొన్న అతిథులు ఘనంగా సత్కరించారు. సభకు ముందు బాల నాగమ్మ పద్య నాటకాన్ని నటినటు లు జనరంజకంగా ప్రదర్శించారు.

## తుదిదశకు జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణ పనులు



పనులను పరిశీలిస్తున్న బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్, జి హెచ్ ఎం సి అధికారులు

**చిక్కడపల్లి డిసెంబర్ 24 (ప్రభాతవార్త ) :** గాంధీనగర్ డివిజన్ జవహర్ నగర్ కమ్యూనిటీ హాల్ పునర్నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. బుధవారం స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచనల మేరకు పనులను బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ వినయ్ కుమార్ పరిశీలించారు. జి హెచ్ ఎం సి ద్వారా రూ: 26 లక్షల నిధుల మంజూరు తో చేపట్టిన పనులు పూర్తై త్వరలో ప్రజల అందుబాటులోకి రానున్న తరుణంలో స్థానిక కార్పొరేటర్ పావని వినయ్ కుమార్ సూచనల మేరకు జి హెచ్ ఎం సి అసిస్టెంట్ ఇంజనీర్ అబ్దుల్ సలామ్, వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్,కాంట్రాక్టర్ తో కలసి వినయ్ కుమార్ గారు పనులను పర్యవేక్షించారు.కార్యక్రమంలో జవహర్ నగర్ వ్యాయామశాల, ఆటస్థలం మరియు కళ్యాణ మంటపం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు నెర్మెట్ట మల్లేష్, జి. మహేందర్, బిజెపి నేతలు ఆనంద్ రావు, సాయి కుమార్,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## 4న ఎగ్జామ్‌థాన్ పేరిట 5కె రన్



క్రర ప్రతాలను, వాల్ పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డా.ప్రవీణ్‌రావు

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** పరీక్షల సమయంలో విద్యార్థుల్లో పెరుగుతున్న వత్తిడీని తగ్గించడానికి ఎగ్జామ్‌థాన్ పేరిట జనవరి 4వ తేదీన 5కె రన్ నిర్వహిస్తున్నామని కావేరి యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ డా.ప్రవీణ్‌రావు తెలిపారు. ఈ రన్‌కు సంబంధించిన లోగో, టీ-షర్టులను, మెడల్స్‌ను బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షల భయం వల్ల విద్యార్థుల్లో మానసిక వత్తిడీ పెరుగుతున్నదని, దీనిపైన సమాజంలో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. జనవరి 4వ తేదీన గచ్చిబౌలిలోని టీ హబ్ వద్ద 5కె రన్ నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలను భయంతో కాకుండా ధైర్యంగా, ఆత్మ విశ్వాసంతో ఎదుర్కొనేలా విద్యార్థులను ప్రోత్సహించడమే ఈ ఎగ్జామ్‌థాన్ లక్ష్యమన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

### నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**కంటోన్మెంట్, డిసెంబర్ 24 ప్రభాతవార్త:** మోండా డివిజన్ కుమ్మరిగూడలోని శ్రీ రాజ రాజరాజేశ్వరి దేవాలయం సత్సంగ్ కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రవికాంత్, సీనియర్ కాంగ్రెస్ నేత సంతోష్ యాదవ్, గణేష్ దేవాలయం చైర్మన్ ప్రభాకర్ యాదవ్, శేఖర్ ముదిరాజ్, సత్సంగ్ కమిటీ ప్రతినిధులు విజయ లక్ష్మి, రుక్మిణి, అరుణ,ఆలయ అభివృద్ధి కమిటీ ప్రతినిధులు వీర లక్ష్మి, కుమారి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.



ఎస్ఎంపి పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటున్న విద్యార్థులు,ఉపాధ్యాయుల దృశ్యం



జేహెచ్‌పీఎస్‌లో కేక్ బేకింగ్ తయారీలో చిన్నారులు.



క్రిస్మస్ వేడుకల్లో భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాల విద్యార్థులు.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**హైదర్షాకోట్ గ్రామంలో**

**నార్సింగి, డిసెంబర్ 24 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ సర్కిల్ హైదర్షాకోట్ గ్రామంలో ఉన్న ఎస్ఎంపి ఇంటర్నేషనల్ స్కూల్‌లో బుధవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా క్రిస్మస్ వేడుకలను జరుపుకున్నారు. పాఠశాల ఆవరణ అంతా అందంగా క్రిస్మస్ చెట్లు, అలంకరణతో అందంగా ముస్తాబు చేశారు. విద్యార్థులు ఏసుక్రీస్తు జీవిత చరిత్రను తెలిపే నాటికలను ప్రదర్శించారు. భారీ కేకును కట్ చేశారు. విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలో వచ్చి చాక్లెట్లు పంచారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పి.ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వేడుకలు జరుపుకోవడమే కాకుండా ఏసుక్రీస్తు సూచించిన బోధనలు ప్రేమ, కరుణ, క్షమ, సేవ భావాలను అలవాటు చేసుకోవాలన్నారు. ఏసు బోధనలు మానవత్వంను పెంచుతాయని తెలిపారు. సాటి వారికి సహాయం చేయడం, అన్ని ప్రాణుల పట్ల ప్రేమను కలిగి ఉండడం ప్రతి ఒక్కరూ పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చంద్రకళ, ప్రిన్సిపాల్ జేసుదాసు, డైరెక్టర్ స్నేహారెడ్డి, ఎండి భవ్యారెడ్డి, సిఇఒ దివ్యారెడ్డి, హెడ్‌ఆఫ్ స్కూల్ ఆపరేషన్స్ వంశీప్రియ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**జేహెచ్‌పీఎస్‌లో**

**జూబ్లీహిల్స్, డిసెంబర్ 24, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జేహెచ్‌పీఎస్)లో బుధవారం ఆర్గానిక్ కేక్ బేకింగ్‌పై చిన్నారులకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ప్రత్యేకంగా తీసుకొచ్చిన చెఫ్ ఈ ఆర్గానిక్ కేక్ విధానాన్ని చిన్నారులకు వివరించారు. చిన్నారులు ఎంతో ఉత్సాహంతో ఈ కార్యక్రమంలో పాల్గొని కేక్ తయారీ గురించి ఆసక్తి చూపారు.

**భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో**

జూబ్లీహిల్స్‌లోని భారతీయ విద్యా భవన్స్ ఆత్మకూరి రామారావు పాఠశాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల ఆవరణలో క్రిస్మస్ పండుగ ప్రాశస్త్యాన్ని తెలియజేసేలా ఏర్పాట్లు చేశారు. క్రీస్తు జననం గురించి చిన్నారులు వేసిన రూపకల్పన అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా చిన్నారులు క్రిస్మస్ పండుగ వేషధారణాలతో, శాంటాక్లాజ్‌ల తీరుతో తయారై వచ్చారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతానాయర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ప్రొటెస్టంట్ క్రిస్టియన్‌లకు అధిక ప్రాధాన్యత ఇస్తాం

**...ప్రభుత్వ పూర్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి**



ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డిని కలిసిన క్రిస్టియన్ సంస్థల ప్రతినిధులు గొనె సల్మాన్ రాజ్ తదితరులు

**చిక్కడపల్లి డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రొటెస్టంట్ క్రిస్టియన్ లకు సంబందించిన సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి తో ప్రస్తావించి వాటి పరిష్కారానికి తమవంతు కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వెం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం ప్రొటెస్టెంట్ చర్చి సీనియర్ పాస్టర్ ల బృందం సభ్యులు వెం నరేందర్ రెడ్డి ని కలిశారు. ప్రొటెస్టంట్ క్రిస్టియన్ లు కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా ఉంటూ వస్తున్నారని, వారిని అన్ని విధాలుగా అండగా ఉంటామని, ముఖ్యంగా నామినేటెడ్ పదవుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత ఇచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా క్రిస్టియన్ వర్గానికి చెందిన గొనె సల్మాన్ రాజ్ కు ప్రభుత్వ నామినేటెడ్ చైర్మన్ పోస్ట్, అదే విధంగా వైస్ చైర్మన్, డైరెక్టర్లు, ఇతర పదవుల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గొనె సల్మాన్ రాజ్ 1983 నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ నేడు వివిధ హోదాలలో పనిచేశారని కోరారు. రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన పాస్టర్లు ఫెలోషిప్, క్రిస్టియన్ సంస్థలు గొనె సల్మాన్ రాజ్ కు చైర్మన్ పదవి ఇవ్వాలని కోరారు. వెం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రొటెస్టెంట్ క్రిస్టియన్ నాయకత్వాన్ని రాష్ట్రము కోరుకుంటుందని, త్వరలో లక్ష మంది క్రిస్తవులతో సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెవరెండ్ డాక్టర్ ఎం.పురుషోత్తం, బి. విన్సన్ , కే. డేనియల్, పి. జయప్రకాశ్ , బేనోని రిచర్డ్ , బి.ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు

## సందేశాత్మకంగా రక్తసంబంధ అనుబంధాల 'తరమెల్లిపోతుందో' నాటక ప్రదర్శన



తరమెల్లిపోతుందో సాంఘిక నాటకంలో ఒక దృశ్యం

**రవీంద్రభారతి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** నేటి ఆధునిక సాంకేతికయుగంలో మానవ రక్తసంబంధ అనుబంధాల తరం మారిపోతోందని ఆవేదన వ్యక్తపరుస్తూ తండ్రి సంపాదించిన ఆస్తులు, అంతస్థులు పంచుకునే విషయంలో కొంతమంది అన్నదమ్ములు, కుటుంబీకులు జీవితాంతం ఒకరినొకరు పలకరించుకోని దుస్థితి, ఇళ్లల్లో వేడుకలకు తోడబుట్టినోళ్లని పిలవరని... ఇదేనా ఒక గర్భాన పుట్టినవారి బంధం, రక్తసంబంధం?. అలనాటి నుండి వస్తున్న ఆ తరమెల్లిపోతుందో అని చెప్పినా వినని సమాజానికి రానున్న తరాల సంగతేంటని హెచ్చరిస్తూ కుటుంబ వ్యవస్థకు అద్దంపడుతుంది తరమెల్లిపోతున్నదో నాటకం. మరణం వరకు అందరూ బ్రతుకుతారు కానీ మరణం తర్వాత కూడా బ్రతికేవాడే నిజమైన మనిషి... తోడునీడగా ఉంటేనే బలం తోబుట్టువు పుట్టుక. ఇది తెలియనివాడికి ఆస్తులు, అంతస్తులు ఎన్నివున్నా జీవి తాంతం ఒంటరినేనని నొక్కివక్కాణిస్తుంది ఈ నాటకం. రసరంజని హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో బుధవారం రాత్రి శ్రీకరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్, గుంటూరు వారి సమర్పణలో రామకృష్ణ బొమ్మిడి రచన, దర్శకత్వంలో బి.రామకృష్ణ, డా. శ్రీజ, నాగరాణి, జనార్ధనవర్మ, పి.నాగేశ్వరరావు వారివారి పాత్రల్లో జీవించగా వెంకటరమణ సంగీతంలో రూపొందిన ఈ తరమెల్లిపోతున్నదో సాంఘిక నాటక ప్రదర్శన విచ్చేసిన నాటకప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులను ఆకట్టుకుని మంచి సందేశాన్ని అందించింది.

## వస్తువులు కొనేటప్పుడు అప్రమత్తతతో ఉండాలి : రామానుజస్వామి



జ్యోతిప్రకాసనంచేసి సదస్సును ప్రారంభిస్తున్న రామానుజస్వామి, శ్రీనివాసులు, చంద్రకుమార్, శ్రీవల్లి, దైవనిధి తదితర అతిథులు

**రవీంద్రభారతి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసేటప్పుడు తగుజాగ్రత్తలతో అప్రమత్తంగా ఉండాలని ప్రపంచవ్యాప్త వినియోగదారుల హక్కులు మరియు పరిరక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. ఎస్.రామానుజస్వామి సూచించారు. కొంటున్న వస్తువులపై బిల్లుతోపాటు గడువు తేదీని సరిచూసుకోవాలన్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం దినోత్సవాన్ని పురస్కరించుకుని వినియోగదారుల హక్కుల పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో సంస్థ తెలంగాణ రాష్ట్ర ఛైర్మన్ దేవా సాంబమూర్తి సభాధ్యక్షతన జరిగిన అవగాహన సదస్సును ముఖ్యఅతిథులు రామానుజస్వామి, జస్టిస్ బి.చంద్రకుమార్, ముఖ్యమంత్రి ఓఎస్‌డి వేముల శ్రీనివాస్, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి శ్రీనివాస్, తూనికలు కొలతల అధికారిణి శ్రీవల్లి, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ దైవనిధి తదితరులు పాల్గొని జ్యోతిప్రకాసనం చేసి సదస్సును ప్రారంభించి మాట్లాడారు. దుకాణదారుడు వినియోగదారుల ఉత్పత్తులపై ముద్రించిన గరిష్ట చిల్లర ధర(ఎమ్మార్పీ)పై స్టిక్కర్లను అతికించడం చట్టవిరుద్ధమన్నారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి అవగాహన సదస్సులు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి ఓఎస్‌డి వి.శ్రీనివాసులు మాట్లాడుతూ దుకాణదారుడు ఏదైనా వస్తువులు అమ్మేటప్పుడు ధర్మాన్ని పాటిస్తే ఎలాంటి చట్టాలు అవసరం లేదన్నారు. కొంతమంది లాభాపేక్షతో అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ధర్మాన్ని విడనాడితే ఎన్నిచట్టాలొచ్చినా ఫలితం శూన్యమన్నారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ వినియోగదారుల భారతీయ రక్షణ హక్కు చట్టంలో ప్రాణానికి, ఆస్తికి హాని కలిగించే వస్తువుల సేవల నుండి రక్షణపొందే హక్కుందన్నారు. చట్టంపై ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. సంస్థ ఛైర్మన్ రామానుజస్వామి వినియోగదారుల రక్షణ చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని కోరారు. భారత రాష్ట్రపతి వినియోగదారుల రక్షణ చట్టాన్ని 1986 డిసెంబరు 24న ఆమోదించడంతో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రతినిధులు నాగరాజు, వీరభద్రరావు, కె.కె.రాజు, వెంకటేష్, సాయికుమార్, డా. రంజిత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ద్వారదర్శనానికి ముస్తాబవుతున్న శ్రీవారి ఆలయం

### 30న వైకుంఠ ద్వారదర్శనం.. లక్ష మంది వచ్చే అవకాశం

**చిక్కడపల్లి డిసెంబర్ 24 (ప్రభాతవార్త ) :** హిందువుల ముఖ్యమైన పండుగలలో వైకుంఠ ఏకాదశి(ముక్కోటి ఏకాదశి) ముఖ్యమైన పండుగ. ఈ పర్వదినోత్సవాన్ని ఎంతో పవిత్రమైన దినంగా భావిస్తారు. కాలపరిగణంలో తెలుగువారిది చాంద్రమానం. వైకుంఠ సౌరమాన ప్రకారం జరిపే పండుగ. కర్కాటక సంక్రమణం(దక్షిణాయణ) మకర సంక్రమణం(ఉత్తరాయణం) తదితర పర్వదినాలవలె ఇది కూడా సౌరమానాన్ని అనుసరించి జరిపే పండుగలలో ఒకటి. ధనురాశిలోకి రవి ప్రవేశించిన తర్వాత వచ్చే శుద్ద ఏకాదశి వైకుంఠ ఏకాదశి. ఇది మార్గశిర మాసంలో కాని పుష్యమాసంలో కాని వస్తుంది. వైకుంఠ ఏకాదశి రోజున శ్రీమన్నారాయణుని ఉత్తర ద్వారం నుంచి కూడా సేవించుకుంటారు. ఈ ఒక్క ఏకాదశి మూడు కోట్ల ఏకాదశులతో సమానమైన ఫలితం ఇస్తుందని పెద్దల వచనము. ఈ రోజు శ్రీమన్నారాయణుని దర్శించిన వారికి పునర్జన్మలేదని శాస్త్ర ప్రమాణము. వైకుంఠ ఏకాదశి మహోత్సవాలకు శ్రీవారి ఆలయంల అన్ని ఏర్పాట్లు చేసినట్లు చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయం వ్యవస్థాపక వంశీయుడు జి.శ్రీనాథ్‌గౌడ్, సహాయ కమిషనర్ అన్నపూర్ణ వివరించారు. కాగా ధనుర్మాసోత్సవాల్లో భాగంగా జరిగే ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం 4 గంటల నుంచి భక్తులకు వైకుంఠ ద్వారదర్శనం ఉంటుందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించాలన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై స్వామి కృపకు పాత్రులు కావాలన్నారు. వైకుంఠ ద్వారదర్శనం సందర్భంగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయం అధికారులు వెల్లడించారు. క్యూలైన్‌లలో పెద్ద సంఖ్యలో వాలంటీర్లు ప్రత్యేక దుస్తుల్లో ఉంటారని, అదనపు సిబ్బంది, వివిధ శాఖల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. పెద్దసంఖ్యలో సీసీటీవీ కెమెరాలను అమర్చడం జరుగుతుందని, భక్తుల సౌకర్యార్థం శీఘ్రదర్శనం, ధర్మదర్శనం, క్యూలైన్‌లు ఏర్పాటు చేయడం జరిగిందని, మొబైల్ మరుగుదొడ్ల ఏర్పాటు, మంచినీటి వసతి ఏర్పాటు, ఆలయాన్ని విద్యుత్‌దీపాలను అలంకరణలు చేయడం జరిగిందన్నారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని దర్శించుకుని స్వామికృపకు పాత్రులు కావాలన్నారు.

## నూతన సిఐ,ఎస్ఐలకు సన్మానం



**అత్తాపూర్ డిసెంబర్ 24,ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌కు నూతనంగా సిఐగా బాధ్యతలు చేపట్టిన ముత్తు యాదవ్ ,ఎస్ఐ ప్రశాంత్ రెడ్డిలను జై భీమ్ జై రామ్ సంఘం ప్రధాన కార్యదర్శి ఎడ్లకాడి సూర్యం ఆధ్వర్యంలో కలిసి ఘనంగా సన్మానించారు.అనంతరం ప్రేమావతి పేట్ గ్రామంలో గల బేతేస్తా ప్రార్ధన మందిరానికి క్రిస్మస్ వేడుకల సందర్భంగా రావాలని చర్చి పెద్దలు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో గోల్కొండ శంకరయ్య,తంగడిపల్లి భాస్కర్,సునిగంటి యాదయ్య,కవ్వగూడెం హరినాథ్,గోల్కొండ లేవిరాజ్, గోల్కొండ ఉపేందర్,ఎడ్లకాడి చంద్ర శేకర్,బర్ల సుమన్, కవ్వగూడెం గౌతమ్,ఎడ్లకాడి అనిల్ కుమార్,రాకేష్, ఎరుకలి పవన్,ఉన్నారు.

## వినియోగదారుల పరిరక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన అవసరం -ఉప్పల శ్రీనివాస్ గుప్త



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

**చిక్కడపల్లి డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :** వినియోగదారుల హక్కులు, బాధ్యతలు, వినియోగదారుల పరిరక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ , రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. బుధవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ ఆధ్వర్యంలో జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ సభ జరిగింది. ముఖ్య అతిధిగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా హాజరై ప్రసంగించారు. వినియోగదారుల సంక్షేమం కోసం జరుగుతున్న ఉద్యమానికి ఈ కార్యక్రమం మరింత బలాన్ని చేకూరుస్తుందని, ప్రజలంతా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఏసీపీ కె.ఎం. కిరణ్ కుమార్, జైపాల్ రెడ్డి, సీతాఫల్మండి కార్పొరేటర్ డా. శ్యామల హేమ ,నేషనల్ కన్స్యూమర్ రైట్స్ చైర్మన్ డా. ఆర్. సాయి రమేష్ గౌడ్ , తెలంగాణ రాష్ట్ర కన్స్యూమర్ రైట్స్ చైర్మన్ సోమ రామ్ మోహన్ , భార్గవి, గాయత్రి సింగ్, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొన్నారు.

## చేనేతలకు రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2000 కోట్లు కేటాయించాలి

**చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు**

**చిక్కడపల్లి డిసెంబర్ 24 ( ప్రభాతవార్త ) :** చేనేత కార్మికుల ఉపాధి సంక్షేమం కోసం ఈ నెల 29 న జరిగే శీతాకాల అసెంబ్లీ సమావేశంలో చేనేతల కు చేనేత ప్రత్యేక పాలసీ ఏర్పాటుచేసి చేనేత లకు రెండువేల కోట్లు బడ్జెట్లో నిధులను తక్షణమే కేటాయించి అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతల కు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని చేనేత వర్గాల చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ రాష్ట్రంలో చేనేత రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని చేనేత కార్మికులు ఉపాధి కోల్పోయి కష్టానికి తగిన ఆదాయం లభించక అనేక ఇబ్బందులు పడుతూ వలసలు పోతున్నారని ఆర్థిక ఇబ్బందులతో ఆకలి చావులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ రెండేళ్ల కాంగ్రెస్ పాలనలోనే 37 మంది చేనేత కార్మికులు బలవన్మరణాలకు పాల్పడ్డారని చిక్కా దేవదాసు ఆవేదన వ్యక్తం చేశారు. హ్యాండ్లూమ్ కార్పొరేషన్, టెక్స్టైల్ కార్పొరేషన్, పద్మశాలి కార్పొరేషన్, పవర్లూమ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం లేదని, 12 సంవత్సరాలు గడుస్తున్నా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు ఎందుకు నిర్వహించడందని తక్షణమే నిర్వహించి టెస్కో కు పాలక వర్గాన్ని ఏర్పాటు చేసి సంఘాలను బలోపేతం చేయాలని చిక్కా దేవదాసు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సిపిఐ ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



సిపిఐ భారీ కటౌట్‌ను ఆవిష్కరిస్తున్న ఇ.టి.నర్సింహ్మా

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే సిపిఐ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇ.టి.నర్సింహ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈమేరకు బుధవారం హిమాయత్‌నగర్‌లో హైదరాబాద్ జిల్లా సమితి కార్యాలయం ఎదుట సిపిఐ భారీ కటౌట్‌ను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. దేశంలో సిపిఐ పార్టీ ఏర్పడి వంద సంవత్సరాలు అయ్యిందని, అనేక నిర్బంధాలు ఎదుర్కొని ప్రజల కోసం పనిచేస్తున్న క్రమంలో నిషేధానికి కూడా గురైందన్నారు. నాయకులపై అక్రమ కేసులు నమోదు అయ్యాయని, కుట్ర కేసులను భరిస్తూ జైలు జీవితాన్ని అనుభవిస్తూ నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడిన పార్టీ సిపిఐని వేలాది గ్రామాల్లో నిర్మాణం చేయడం జరిగిందన్నారు. 26వ తేదీన అన్ని చోట్ల పార్టీ జెండాలను ఎగరవేసి శతాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## 27న అక్రెడిటేషన్ కార్డులపై రౌండ్ టేబుల్ సమావేశం

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మీడియా అక్రెడిటేషన్ రూల్స్ ఖరారు చేస్తూ జాచీ చేసిన జివొ 252పై పలు జర్నలిస్టు సంఘాలు బుధవారం నాడిక్కడ అత్యవసరంగా సమావేశమైనాయి. అటు జర్నలిస్టులకు, ప్రభుత్వానికి మధ్య వారధిలా వ్యవహరించి, తప్పులు తడకగా ఉన్న జివొ నెంబర 252 సవరణకు ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని ఆ సంఘాలు నిర్ణయించాయి. ఈ మేరకు బుధవారం నాడిక్కడ ఈ సమావేశంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్), అఖిల భారత జర్నలిస్టుల సంఘం (ఎడబ్ల్యూజెఎ), ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజేఎఫ్), తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (టిజెఎస్ఎస్) ప్రతినిధులు మామిడి సోమయ్య, కె.కోటేశ్వర్‌రావు, పులిపలుపుల ఆనందం, అనంచిన్ని వెంకటేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు వెంకటరత్నం ఈ సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాల ను వారు మీడియాకు వెల్లడించారు. ఈ నెల 27న హైదరాబాద్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయాలని, ఇందులో అన్ని జర్నలిస్టు సంఘాలను కలుపుకుని ముందుకుపోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జివొ నెంబరు 252పై చర్చించి కార్యాచరణను రూపొందిస్తామని, అవసరమైతే జెఎసిని ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ విజయ్ దివస్ జయప్రదం చేయండి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కృష్ణస్వరూప్, సుబ్బారావు, నర్సింహాచారి, ప్రవీణ్‌కుమార్ తదితర నాయకులు

**నాంపల్లి, డిసెంబరు 24 ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా జరిగే భీమా కోరేగావ్ మహర్ రెజిమెంట్ విజయ్ దివస్ 207వ మహోత్సవాలను జయప్రదం చేయండని దళిత బహుజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ పిలుపునిచ్చారు. ఈమేరకు జనవరి 1న జరిగే మహోత్సవాల పోస్టర్‌ను పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో కృష్ణస్వరూప్ పార్టీ నాయకులు చొప్పరి సుబ్బారావు కె.నర్సింహాచారి, మద్దెల ప్రవీణ్‌కుమార్, ఐహెచ్ఆర్‌సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్లావత్ బాలాజీ పవార్, నక్కా దేవేందర్ తదితరులతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అంటరానితనం, కుల వర్ణ వివక్షకు మూలమైన పిఐఎస్‌డబ్ల్యుఏ బ్రాహ్మణ అరాచకం 25వేలమంది సాయుధ సైనికరాజ్యాన్ని మహర్ సైనికుల విజయం సాధించిన రోజు సందర్భంగా అణగారిని సమాజమంతా ఘనంగా ఉత్సవాలు నిర్వహించాలని వడ్లమూరి పిలుపునిచ్చారు.

## ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

**జీడిమెట్ల, డిసెంబర్ 24, ప్రభాతవార్త**

టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మేనేజింగ్ డైరెక్టర్ టీ. వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సెమీ క్రిస్మస్ వేడుకలు అలాగే కిసాన్ దివాస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సత్యవాణి విద్యానికేతన్ హై స్కూల్ ఎస్.ఆర్. నాయక్ నగర్ నందు ముఖ్యఅతిథిగా రేవ్. ఢీకన్ మనోజ్, టివిఆర్ మోడల్ హై స్కూల్ అపురూప కాలనీ నందు ముఖ్యఅతిథిగా జీవన్ ప్రకాష్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీసస్ జన్మ రహస్యం జీసస్ దేవుడిగా ప్రజా శ్రేయస్సు ప్రజాకాంక్ష ప్రేమ అభిమానాలు బైబిల్ లోని వీటన్నింటిని గురించి తెలియజేశారు. శాంటా క్లాస్ వేషధారణతో చిన్నారులకు చాక్లెట్లు ఇస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం చౌదరి చరణ్ సింగ్ జన్మదిన సందర్భంగా 2001 నుండి జాతీయ రైతు దినోత్సవంగా జరుపుకుంటున్నామని, ప్రస్తుతం వ్యవసాయం పూర్తిగా తగ్గిపోయి కల్తీ పాలు, కల్తీ బియ్యం, కల్తీ కూరగాయలు మార్కెట్లోకి వచ్చి అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. ఆనాటి రైతు కష్టాన్ని కళ్లకు కట్టినట్లుగా చిన్నారులు నృత్య నాటిక ద్వారా తెలియజేశారు. కార్యక్రమంలో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ కొరస్పాండెంట్ అరుణ కుమారి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి,డైరెక్టర్ లక్ష్మీ పూర్ణిమ,విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హిందువులపై దాడులను ఖండిస్తూ నిరసన



**అత్తాపూర్ డిసెంబర్ 24,ప్రభాతవార్త :** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ డివిజన్ బిజెపి అధ్యక్షులు సుల్గే వెంకటేష్ ఆధ్వర్యంలో అత్తాపూర్ డివిజన్ హైదర్‌గూడ చౌరస్తాలో బాంగ్లాదేశ్ పీఎం మొహమ్మద్ హున్సేన్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. హిందువులపై జరుగుతున్న హింసకాండను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి కొమురయ్య ,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కాడం సుధాకర్ ,అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ ,అధికార ప్రతినిధి రాచూరి రాజశేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ విజయకుమార్ ,సత్యనారాయణ ముదిరాజ్ ,కిరణ్, డివిజన్ ప్రధాన కార్యదర్శి రావుల జగన్ ,వెంకట్ రెడ్డి, రాజు, పైల్వాన్ శశికాంత్ శర్మ ,ఎస్ బి హరినాథ్ ,ముకేష్ ,జయనంద్ రెడ్డి ,సిదేశ్వర్ ,అనురాధ ,ఉమ సరిత ,విజయ రెడ్డి ,గాయత్రి, కృష్ణ వేణీ, శేఖర్ శెట్టి ,బాలకృష్ణ ,సతీష్ ,లకన్ శివ ,రాము, పాల్గొన్నారు.

### బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను అపాలి

**ఐక్యరాజ్య సమితికి ఫిర్యాదు చేసిన అంతర్జాతీయ న్యాయవాది**

**సైఫాబాద్, డిసెంబరు 24 ప్రభాతవార్త:** బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న హింస, దాడులను తక్షణమే ఖండించాలని అంతర్జాతీయ న్యాయవాది డా.కరణం రాజేష్‌కుమార్ ఐక్యరాజ్య సమితి, మానవ హక్కుల మండలిలో ఫిర్యాదు చేశారు. బంగ్లాదేశ్, భారతదేశ ద్వైపాక్షిక సంబంధాలు మెరుగుపడాలని, ఇందుకోసం ప్రపంచదేశాల తోడ్పాటు ఎంతో అవసరమని ఆయన స్పష్టం చేశారు. ప్రపంచ దేశాల నాయకులు వెంటనే స్పందించి బంగ్లాదేశ్‌లో శాంతిని ఏర్పరిచేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఆఫ్రికా దేశంలో భారతదేశానికి చెందిన ప్రజలు కొట్టుకుంటుంటే స్పందించిన ప్రముఖ క్రైస్తవ మతబోధకులు కె.ఎ.పాల్ ప్రస్తుతం ఎక్కడున్నారని ఆయన ప్రశ్నించారు. బంగ్లాదేశ్‌లోని దాడులపై ఐక్యరాజ్య సమితితోపాటు మానవ హక్కుల మండలి, హ్యూమన్ రైట్స్ వాచ్, మైనార్టి రైట్స్ గ్రూప్ ఇంటర్నేషనల్ సంస్థలో కూడా తాను ఫిర్యాదు చేశానని ఆయన తెలిపారు.

## సర్పంచ్ కవితను సన్మానించిన ఎమ్మెల్యే



సర్పంచ్ కవితానారాయణజాదవ్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నాగల్‌గిద్ద, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కరస్‌గుత్తి పంచాయతీ సర్పంచ్‌గా ఎన్నికైన కవితా నారాయణజాదవ్‌ను, ఉపసర్పంచ్ గడ్డే అంబ్రేష్, వార్డుసభ్యులను ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి సర్పంచ్‌కు, పంచాయతీ పాలకులకు పలు సూచనలు చేశారు. గ్రామం అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించాలని, ప్రజల నమ్మకం వమ్ముకాకుండా చూసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల యూత్‌కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సచిన్‌పాటిల్, నాయకులు నారాయణజాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడిని దర్శించుకున్న ఎస్సీ కమిషన్ చైర్మన్



సిద్ధివినాయకుడిని దర్శించుకుంటున్న బక్కి వెంకటయ్య దృశ్యం

**న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్ధివినాయక ఆలయంలో కొనసాగుతున్న 226వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం ఎస్సీకమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ఆలయాన్ని సందర్శించి చందన లేపనుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న బక్కి వెంకటయ్యను ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికి వేదమంత్రాలు వల్లిస్తుండగా బక్కి వెంకటయ్య ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. బక్కి వెంకటయ్యను ఆలయ కమిటీ బాధ్యులు శాలువాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందచేశారు.

## లక్ష్మీసాగర్‌కు ఆర్టీసి బస్సును నడపండి

**-విలేకరులతో సర్పంచ్ ఉప్పరి లక్ష్మణ్**

**పుల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని లక్ష్మీసాగర్‌గ్రామానికి ఆర్టీసిబస్సు సౌకర్యం కల్పించాలని గ్రామసర్పంచ్ ఉప్పరి లక్ష్మణ్ వినతిచేశారు. బుధవారం సర్పంచ్ ఉప్పరి లక్ష్మణ్ విలేకరులతో మాట్లాడుతూ, గ్రామానికి ఆర్టీసిబస్సు సౌకర్యం లేక గ్రామస్థులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయని విచారం వ్యక్తంచేశారు. గ్రామానికి సంగారెడ్డి డిపో నుంచి ఆర్టీసిబస్సు సౌకర్యం కల్పిస్తే గ్రామంతోపాటు పరిసర గ్రామాలైన పోసానిపల్లి, బొమ్మారెడ్డి గూడెం, అందోలు మండలంలోని కొండారెడ్డిపల్లి, పోతిరెడ్డిపల్లి, సంగుపేట తదితర గ్రామాల ప్రజలకు సౌకర్యం కలుగుతుందన్నారు. ఆయా గ్రామాల మీదుగా నిత్యం ఉదయం, సాయంత్రం బస్సును నడపాలని వినతిచేశారు. గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని పలు మార్లు ఆర్టీసి అధికారుల దృష్టికి తీసుకుపోయినా ప్రయోజనం లేకుండా పోయిందని, విద్యార్థుల, ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసి అధికారులు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఉప్పరి లక్ష్మణ్ వినతిచేశారు.

## సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా నరసింహారెడ్డి



సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన నరసింహారెడ్డి

**వెల్దుర్తి, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
వెల్దుర్తి మండలం సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడిగా హస్తాల్‌పూర్ గ్రామానికి చెందిన సర్పంచ్ మాధవరెడ్డిగారి నరసింహారెడ్డిని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలుగా దామరంచగ్రామ సర్పంచ్ నాగమణి, కార్యదర్శిగా శశి, రెడ్డిపల్లిగ్రామ సర్పంచ్ బానోత్ గణేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉండగా 13మంది సర్పంచ్‌లు పాల్గొని ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఆయా గ్రామసర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్‌కు ముస్తాబైన పట్టణ చర్చిలు



విద్యుత్ అలంకరణతో ముస్తాబైన ప్రార్థన మందిరాలు

**గుమ్మడిదల, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
గుమ్మడిదల మండలం మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డులలో ఉన్న చర్చిలు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించబడ్డాయి. ఏసుక్రీస్తు జన్మదినాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకునేందుకు క్రైస్తవ కుటుంబాలు ఉత్సాహంగా సిద్ధమయ్యాయి. ప్రతిచర్చిని రంగురంగుల విద్యుత్ దీపాలు, వివిధరకాల అలంకరణలతో ముస్తాబుచేశారు. క్రీస్తు జన్మస్థలాన్ని ప్రతిబింబించే గుడిసెలు, దేవదూతల ప్రతిమలు, గొర్రెల కాపరుల దృశ్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రివేళ దీపాల వెలుగులతో చర్చిల పరిసర ప్రాంతాలు వెలిగిపోతున్నాయి. క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనల కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్చి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తిచేశారు. కీర్తనలతో చర్చిల్లో భక్తి వాతావరణం నెలకొనగా, చిన్నారులు శాంతిసందేశాలను చెప్పే కార్యక్రమాల్లో పాల్గొన్నారు. క్రిస్మస్‌పండగ ప్రేమ, క్షమ, సేవాభావనలను ప్రజల హృదయాల్లో నింపుతుందని పాస్టర్లు తెలిపారు. క్రిస్మస్ సందర్భంగా పలు చర్చిల్లో పేదలకు అన్నదానం, దుస్తుల పంపిణీ, ప్రత్యేక సేవాకార్యక్రమాలు నిర్వహించారు. పండగను శాంతియుతంగా నిర్వహించేందుకు స్థానిక పాలకులు, పోలీసుశాఖ సహకారం అందిస్తోంది.

## సిద్ధివినాయకుడిని దర్శించుకున్న మాజీమంత్రి

**న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభువుగా వెలిసిన శ్రీసిద్ధివినాయక ఆలయంలో కొనసాగుతున్న 226వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని బుధవారం మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న హరీష్‌రావు, జహీరాబాద్, సంగారెడ్డి ఎమ్మెల్యేలు కొనింటి మాణిక్‌రావు, చింతా ప్రభాకర్, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లను ఆలయ అర్చకులు మోహన్‌రావు జ్యోషి, ప్రకాశ్, వినోద్ మహారాజ్‌లు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యేలు వినాయకుడికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు.

# ఫుట్‌బాల్‌పై ఉన్న ప్రేమ ప్రజాసంక్షేమంపై లేదు

**-ఎంపిటిసీ ఎన్నికలు నిర్వహిస్తే బిఆర్ఎస్ సత్తా చూపిస్తాం**
**-వచ్చే రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం కావడం పక్కా**
**-మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



నూతన పాలకవర్గాన్ని సన్మానిస్తున్న ఎమ్మెల్యే హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి తదితరులు

**నర్సాపూర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
పట్టణంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు స్థానిక బిఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే సునీతారెడ్డితో కలిసి మాజీమంత్రి హరీష్‌రావు నర్సాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యుత్ అధికారులను విద్యుత్ సరఫరా ఏవిధంగా జరుగుతుందని అడిగారు. ఇందుకు అధికారులు 12గంటల విద్యుత్ మాత్రమే అందిస్తున్నట్లు తెలిపారు. ఈమేరకు మాజీమంత్రి హరీష్‌రావు విద్యుత్ కార్యాలయంలోని కరెంటు సరఫరా వివరాల రిజిస్టర్‌లను పరిశీలించారు. ఇందులోసైతం కేవలం 12గంటల విద్యుత్ మాత్రమే సరఫరా అవుతుందని గుర్తించారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం కరెంటుకోతలు విధిస్తూ రైతులను ఆగమాగం చేస్తుందన్నారు. 12గంటల కరెంటుతో రైతులు పంటలు ఏవిధంగా పండించుకుంటారని ఆయన ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డిపాలనలో ప్రజలకు హామీలే తప్ప, నెరవేర్చే సోయి లేదన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేనందున కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లలో పతనంకావడం పక్కా అని, మళ్లీ రెండేళ్ల తర్వాత టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడుతుందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణ గార్డెన్‌లో బుధవారం ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సర్పంచులు, ఉపసర్పంచ్‌లు వార్డుసభ్యుల ఆత్మీయసమ్మేళనకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు మాట్లాడుతూ, బిఆర్ఎస్‌పార్టీ అధికారంలోలేకున్నా, స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు అధికంగా విజయం సాధించారన్నారు. నూతన సర్పంచ్‌లు ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ బలోపేతంకోసం కృషిచేయాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ సక్రమంగా అమలుచేయకపోవడంతో ప్రజల్లో విశ్వాసంకోల్పోయిందని అన్నారు. అందాల పోటీలు నిర్వహించడం, ఫుట్‌బాల్ ఆటలో ఉన్న ప్రేమ ప్రజల సంక్షేమం కోసం, రైతులకోసం లేదని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి దమ్ము, ధైర్యం ఉంటే ఎంపిటిసి ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు. టిఆర్ఎస్‌పార్టీ అధికారంలో లేకున్నా, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 4000మంది సర్పంచ్‌లు విజయం సాధించారని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలన, పనితీరుకు నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే సునీతారెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడం పట్ల ఆమె సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా నియోజకవర్గంలో నూతన సర్పంచ్‌లకు, ఉపసర్పంచ్‌లకు, వార్డుసభ్యులకు మాజీ మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే సునీతారెడ్డి చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీమంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు, స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డితోపాటు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీచైర్మన్ దేవేం దర్‌రెడ్డి, మాజీగ్రంథాలయాలసంస్థ చైర్మన్ చంద్రగౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నహీముద్దీన్, మాజీ జడ్‌పిటిసి బాబ్యనాయక్, సీనియర్ నాయకులు సత్యంగౌడ్, శశిధర్‌రెడ్డి, మండల అధ్యక్షులు శేఖర్, కౌడిపల్లి అధ్యక్షులు సార రామాగౌడ్, శివంపేట మండల అధ్యక్షులు రమణగౌడ్, పట్టణ అధ్యక్షులు పంబళ్ల బిక్షపతి, నాయకులు జ్ఞానేశ్వర్‌గుప్తా, మూసాపేట రవి, ఆంజనేయులుగౌడ్, రామునాయక్ వివిధ మండలాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడిని ఖండిస్తూ నిరసన ర్యాలీ



సదాశివపేటలో నిరసన ర్యాలీ నిర్వహిస్తున్న హిందూ సంఘాలు

**సదాశివపేట, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
బంగ్లాదేశ్‌లో హిందువుల పైన జరుగుతున్న హింసాకాండను ఖండిస్తూ విశ్వ హిందూ పరిషత్ కేంద్రం ఆదేశానుసారం బుధవారం సదాశివపేటలో విశ్వ హిందూ పరిషత్, హిందూసంఘాలు, అయ్యప్ప సేవాసమితి, మందిర భక్తులు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. స్థానిక ప్రభు మందిరం నుండి నిరసన ర్యాలీ ప్రారంభించి పురవీధుల గుండా గాంధీచౌక్, శాస్త్రీరోడ్డు మీదుగా బస్టాండు చేరుకోవడం జరిగింది. బస్టాండు వద్ద జిహాదీ మూకల దిష్టి బొమ్మ దహనం చేయడం జరిగింది. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్‌కుమార్ మాట్లాడుతూ, బంగ్లాదేశ్‌లోని హిందువులను కాపాడాలని అక్కడి ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. అదేవిధంగా భారత ప్రభుత్వం జోక్యం చేసుకుని అక్కడి హిందువుల ప్రాణాలు కాపాడాలని కోరారు.

## ఘనంగా వాజ్‌పాయ్ జయంతి



జయంతి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**మెదక్ టౌన్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో బిజెపి మెదక్ జిల్లా కార్యాలయంలో బుధవారం సాయంత్రం భారత మాజీ ప్రధాని, భారతరత్న అటల్‌బిహారీ వాజ్‌పాయ్ 101వ జయంతి ఉత్సవాల సందర్భంగా ఘనంగా దీపోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మట్టి ప్రమిదలతో దీపం వెలిగించి మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుల ఆధ్వర్యంలో నివాళులు అర్పించడం జరిగింది. కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఇన్చార్జి గడ్డం శ్రీనివాస్, జిల్లా ప్రధానకార్యదర్శి ఈర్ల రంజిత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, జిల్లా మోర్చా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, సతీష్, మాజీ ప్రధాన కార్యదర్శులు, ఎమ్మెల్యే రెడ్డి, నల్లల విజయ్, సీనియర్ నాయకులు ఎక్కలదేవి మధుసూదన్, లోకేష్, అల్లం మధు అంకం శ్రీనివాస్, మనోజ్, ఆంజనేయులు, శ్యాంసుందర్, సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు 'స్పందన' ఎంపిక

**రామచంద్రాపురం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం మండలం ఈదుల నాగులపల్లి గ్రామానికి చెందిన చెందిన కబడ్డీ క్రీడాకారిణి స్పందన ఎంపికయినట్లు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 2వ తారీఖు నుంచి 4వ తేదీ వరకు నల్గొండ జిల్లా హాలియాలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలకు సంగారెడ్డి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించి ప్రతిభ చాటిందన్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తారీఖు వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో తెలంగాణ రాష్ట్రం జట్టు తరపున పోటీపడే జట్టులో ఎంపికయిందన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు బోరు తవ్వకం

**-పూజలుచేసిన సర్పంచ్ పార్కల రాంరెడ్డి**



నీటి బోరును డ్రిల్ చేసేందుకు పూజలు చేస్తున్న సర్పంచ్ పార్కల రాంరెడ్డి

**చౌటకూరు, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన చౌటకూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రైతు వేదిక సమీపంలోని స్మశాన వాటికలో తాగునీటి సౌకర్యం కోసం బుధవారం గ్రామ సర్పంచ్ పార్కల రాంరెడ్డి భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి బోరును డ్రిల్ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాంరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తాగునీటి ఎద్దడి నివారణ, ప్రధాన కూడళ్ల వద్ద హైమాస్ లైట్లు, సిసి కెమెరాలు, వీధి దీపాలు, మురుగు కాల్వల నిర్మాణం చేసి గ్రామాన్ని అభివృద్ధి బాటలో పయనించేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ దమ్మి నాగరాణి కృష్ణ, వార్డు సభ్యులు డప్పు అశోక్, చక్రపాణి, గంగారం, ఆకుల అభిలాష్, గోరేమియా, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కలాలి రామాగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు పర్కల రమేష్, నాయకులు పార్కల ప్రభాకర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నరేందర్ గౌడ్, కొల్మూరి మొగులయ్య, బేగరి దేవయ్య, ఏర్పుల కృష్ణ, పల్లె కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్వంసం అయిన దళితుడి ఇంటిపై విచారణ

**-ఆరుగురిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యకేసు నమోదుకు ఆదేశం**
**-ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య**



సజ్జాపూర్‌లో ధ్వంసం అయిన దళితుడి ఇంటిని పరిశీలిస్తున్న ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**జహీరాబాద్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
సామాజిక సమానత్వంకోసం ఎస్సీ కమిషన్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటుందని ఎస్సీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ వర్గం కోహీర్ మండల పరిధిలోని సజ్జాపూర్‌లో ఇటీవల జరిగిన పంచాయతీ అధికారకాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఎన్నికల బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థికి దళితుడైన బేగరి రాములు ఓటు వేయలేదని కుటుంబంపై దాడిచేసి ఇంటిని ధ్వంసంచేసిన విషయమై బక్కి వెంకటయ్య కమిషన్ సభ్యులు రాంబాబుతో కలిసి బుధవారం గ్రామాన్ని సందర్శించి ధ్వంసమైన ఇంటిని పరిశీలించారు. అగ్రవర్ణాలదాడిగా భావిస్తున్నామని చైర్మన్ పేర్కొన్నారు. బాధితులకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ అండగా ఉంటుందన్నారు. దళితులపై దాడిచేసిన 6గురిపై కేసులు నమోదు అయ్యాయని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులతోపాటు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని జిల్లా ఎస్పీకి ఆదేశించినట్లు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్‌చేయాలని కలెక్టర్‌ను ఆదేశించామన్నారు. దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు గుర్తుచేశారు. దాడుల సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు. సామాజిక సమానత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని సూచించారు. ఈ నెల 30న సజ్జాపూర్‌లో సివిల్ రైట్స్ డేను అధికారికంగా నిర్వహించాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించారు. గ్రామంలోని పాఠశాలను సందర్శించి విద్యార్థులకు భోజనం అందుతున్న తీరుపై ఆరాతీశారు. క్రమశిక్షణతో విద్యను అందుకుని ఉన్నతులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు. సంక్షేమ వసతిగృహాల్లో విద్యార్థులు సమస్యలకు గురికాకుండా సౌకర్యాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో జడ్పి సిఈఓ, ఇంచార్జి డిపిఓ జానకిరెడ్డి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారి శ్రీనివాస్, డిఎస్‌పి సైదానాయక్, సిఐ శివలింగం, రెవిన్యూశాఖ అధికారులు, పోలీసులు, షెడ్యూల్ కులాల సంఘం నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కెమెరాలు బిగించుకుందాం నేరాలను నియంత్రించుకుందాం

**-నూతన సర్పంచ్‌లతో ఎస్ఐ దోమ సుజిత్**



నూతన సర్పంచ్‌లకు సూచనలు చేస్తున్న ఎస్ఐ దోమ సుజిత్

**న్యాల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
గ్రామాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద సిసి కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే నేరాలను నియంత్రించుకోవడం తథ్యమని ఎస్ఐ దోమ సుజిత్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలోని పోలీసు ఠాణాలో మండలంలోని ఆయా గ్రామాలకు ఎన్నికైన సర్పంచ్‌లతో ఎస్ఐ దోమ సుజిత్ ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ సుజిత్ దోమ సర్పంచ్‌లకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాల ఏర్పాటుకు సర్పంచ్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని, సిసి కెమెరాల ఏర్పాటుతో ఒనగూరే ప్రయోజనాలపై వివరించారు. ఒక సిసి కెమెరా వందమంది పోలీసులతో సమానమని, నేరాలు చేసేందుకు నేరస్థులు జంకుతారని, ఫలితంగా గ్రామాలు ప్రశాంతంగా ఉంటాయని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, వార్డుసభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చేస్తా

**-పుల్‌కల్ సర్పంచ్ లావణ్య**



పుల్‌కల్‌లో బోరు తవ్వకాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

**పుల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
ఎన్నికల సందర్భంగా చేసిన ప్రతి హామీని అమలుచేసి ప్రజల మన్ననలు అందుకుంటానని మండల కేంద్రమైన పుల్‌కల్ సర్పంచ్ లావణ్య అన్నారు. బుధవారం పుల్‌కల్‌లో తాగునీటి ఎద్దడి నివారణకు రెండు బోర్లను పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ప్రభుత్వ నిధుల కోసం ఎదురుచూడకుండా స్వంతనిధులతో గ్రామంలో బోర్లు డ్రిల్‌చేయడం పట్ల గ్రామస్థులు ఆనందం వ్యక్తంచేశారు. వ్యవసాయ పొలాలకు వెళ్లే రోడ్లకు త్వరలోనే మరమ్మతులు చేయిస్తామన్నారు. గ్రామంలో నెలకొన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ త్వరలోనే ఇచ్చేలా చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ప్రవీణ్, మాజీసర్పంచ్ శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో బొల్లారం యువత చేరికలు



హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

**జిన్నారం, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మాజీమంత్రి తన్నీరు హరీష్‌రావు సమక్షంలో జిన్నారం మాజీ జడ్పిటిసి కొలన్ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో బొల్లారానికి చెందిన యువ నాయకుడు చిన్న బృందం హరీష్‌రావు సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ మాజీకౌన్సిలర్ టి.సాయికిరణ్‌రెడ్డి, ఖాజీపల్లి మాజీసర్పంచ్ ఆకుల నవీన్, మాజీ ఎంపిటిసి రత్నం, ఆకుల భార్గవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీశైలం, ఖాసీం, ముఖ్య నాయకులు సంపత్‌రెడ్డి, మైలారం శ్రీనివాస్, సమీర్, సురేష్, అశోక్, ముత్తు, ఎల్లప్ప, గిరి ఘని, శివ, శంకర్ ఇతర బిఆర్ఎస్‌పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాలకు నట్టల నివారణ మందు



మూగజీవాలకు నట్టల నివారణ మందును తాగిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పుల్‌కల్‌లో బుధవారం మూగజీవాలకు నట్టల నివారణ మందును తాగించారు. ప్రతి మూగజీవానికి నట్టల నివారణ మందును తాగించాలని పశువైద్యాధికారి కీర్తి సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ లావణ్య, ఉపసర్పంచ్ ప్రవీణ్, మాజీసర్పంచ్ శ్రవణ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాసచారి పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే



పార్థివ దేహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**కల్హేర్, డిసెంబరు 24, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని కృష్ణాపూర్ గ్రామ సర్పంచ్ మల్లొడ్డి తుకారాం తండ్రి అనారోగ్యంతో మృతిచెందినట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి, నారాయణఖేడ్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, ప్రముఖ న్యాయవాది రాంచందర్‌రావు, మాజీ ఎంపిటిసి సభ్యులు రాములు సర్పంచ్ నివాసానికి చేరుకుని సర్పంచ్ తండ్రి పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. బుధవారం జరిగిన అంత్యక్రియల్లో పాల్గొని ఘనంగా వీడ్కోలు పలికారు.